

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 8 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

ప్రతి ఫిర్యాదుకి పరిష్కారం: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించి సత్వర న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది సహాయం చేసి, ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.

వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి అభయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెం డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుర్తుకు తెస్తున్న కొత్త రకం గోలీసోడా..

పాత తరాన్ని గుర్తుచేసేలా కొత్త రకం గోలి సోడా మార్కెట్లోకి వచ్చింది. సైజు పొడవు మరింత పెరిగి రంగుల రూపంలో వివిధ రుచులలో అందించే మరొక కొత్తరకం గోలి సోడా అందుబాటులోకి వచ్చింది. పాతకాలం నాటి గోలి సోడా కనుమరుగైన నేపథ్యంలో వాటి స్థానంలో కొత్తరకం సోడా లభిస్తోంది. అప్పటి సోడా ఇప్పటి సోడా రెండు ఆరోగ్యానికి ఉపయోగపడేలా తయారు చేస్తున్నారు. ఏది ఏమైనా పాత తరం కొత్త తరాన్ని గుర్తు చేస్తూ వివిధ రకాల రుచులను అందిస్తూ కనిపిస్తున్న సోడావి జిలేస్తే ఆంధ్రా సోడా అన్న పాటను గుర్తు చేస్తుందని చెప్పడంలో సందేహంలేదు.

విజిలేస్తే ఆంధ్రా సోడా బుడ్డి.. ఏదీ..?

విశాలాంధ్ర-పులివెందుల: గోలీ సోడా చూస్తే విజిలేస్తే ఆంధ్రా షోడా బుడ్డి అన్న సినిమా పాట గుర్తుకు వస్తుంది.. ఒకప్పుడు విపరీత మైన వ్యాపారం కలిగిన ఈ సోడా నేడు కని పించ లేదు.. కానీ పాత తరాన్ని గుర్తు చేస్తూ కొత్త రుచులను అందిస్తూ కొత్త రకం గోలి సోడా అందుబాటులోకి వచ్చింది. వేసవిలో గోలి సోడాకు మంచి గిరాకీ ఉంటుంది. విప రీతమైన ఎండలకు తిరిగేవారికి గోలీ సోడా కాస్త ఉపశమనం కలిగిస్తుందని నమ్మకం. అజీర్టీకి ఈ సోడా ఉపయోగపడుతుంది. బ్రిటిష్ తరం నాటి నుంచి నిన్న మొన్నటిదాకా గోలి సోడాను మనం చూసాం. ఒకప్పుడు వేసవిలో చిరు వ్యాపారులకు సోడా కాస్త ఉపాధినిస్తుంది. ఇవి తోపుడుబండ్లపై గ్రామీణ ప్రాంతాలలో విక్రయాలు సాగిస్తారు.

పాత తరాన్ని గుర్తుచేస్తున్న కొత్తరకం గోలీ

తయారు చేయు విధానం

గోలి సోడాను తయారు చేయడంలో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. ఏమరుపాటు మరిచినా గాయాల పాలు కావాల్సి వస్తుంది. సోడా సీసా కూడా భద్రంగా ఉంటుంది. లోపల గోలి వేసి సీసా తయారు చేస్తారు. సీసాలో నీరు నింపిన తర్వాత కార్బన్డయాక్సైడ్ అను గ్యాస్‌ను లోపలికి పంపిస్తారు. వీటిలో కార్బన్డయాక్సైడ్ కలియగానే కార్బోనిక్ ఆమ్లంగా రూపాంతరం చెందుతుంది. గోలీ సోడాను ఓపెన్ చేయాలంటే ఓ ప్లాస్టిక్ బిరడా తో గట్టిగా నొక్కుతారు. దీంతో కిక్ అనే శబ్దం వినవస్తుంది. వీటిని గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్లే సమయంలో చిన్నపాటి చెక్క బండిని వినియోగిస్తారు. ఇవి ఒకటి ఒకటి రాసుకొనకుండా మధ్యలో గల్లీలు ఉంటాయి. గల్లీలల్లో వాటిని నింపి గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్తారు. వీటి చల్లదనం కోసం బండిపై వరిగడ్డి లేదా గోనెసంచి కప్పుతారు. చల్లంగా ఉండేందుకు అప్పుడప్పుడు నీటిని చల్లుతూ ఉంటారు. మందుబాబులు ఎక్కువగా గోలి సోడానే ఉపయోగిస్తారు. ఈమధ్య కాలంలో మార్కెట్లోకి కొత్త రకం సోడా రావడంతో గోలీ సోడాకు గిరాకీ తగ్గింది. అంతేకాకుండా ఆదరణ కూడా కోల్పోయింది.

విధులకు వెళుతూ.. అనంత లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతి
- ముగ్గురికి గాయాలు
- సంఘటనా స్థలానికి చేరుకున్న, కలెక్టర్, జెసి,
- మృతదేహానికి నివాళు లర్పించిన మంత్రి

విశాలాంధ్ర-సంబేపల్లె: ఆమె పేరు సుగాలి రమ(56) హెచ్ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. సోమవారం రాయచోటి, జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విధి నిర్వహణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పీలేరు నుండి రాయచోటికి బయలు దేరింది. ఆమెను మృత్యువు మార్గమధ్యలో రోడ్డు ప్రమాద రూపంలో కబలించింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి సంఘటన అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండల కేంద్రం పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.

వార్త మెయిన్‌లో..

పనులను తనిఖీ చేసిన డీపీఓ రాజ్యలక్ష్మి

2 లో

కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

- మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ ప్రయోజనం పొందుతున్న బిజెపి
- హిందూ కార్పొరేటీకరణను పెంచిపోయిస్తున్న మోడీ ప్రభుత్వం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

2 లో

పండుగ వాతావరణంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు

....వార్త మెయిన్‌లో

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి: సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు: మూలిగే నక్క పై తాటికాయ పట్టేట్టుగా ప్రజల ఆర్థిక పరిస్థితి బాగాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పెట్రోల్, డీజిల ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై పెనుభారం మోపిందని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపిందని వారన్నారు. ఒకవైపు నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చెబుతూనే మరోపక్క పెట్రోల్ డీజిల్ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం కాలం కావస్తున్న ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని అయినప్పటి నుండి కూడా ఈ దేశ ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదని వారన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

వీఆర్ఏల గోడు పట్టించుకోండి

మండల ఇంచార్జ్ తహశీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర-సిద్ధవటం: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపుమేరకు ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లతకు రెవెన్యూ కార్యాలయంలో వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ఏల రెవిన్యూ సహాయకుల జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి మండల కేంద్రమైన సిద్ధవటం లో సోమవారం మాట్లాడుతూ జిల్లా మరియు మండల వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ బరువై అవస్థలు పడుతున్నారని పే స్కేలు, 26 వేల రూ, జీతం అమలు విధానం వీఆర్ఏల హక్కు పౌరసత్వం రెవెన్యూ కార్యాలయాల్లో నైట్ డ్యూటీ రద్దు చేసి అర్హులైన వారికి వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని వీఆర్ఏల గోడు పట్టించుకోవాలని వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనిపక్షంలో దశలవారీగా మా సమస్యల కోసం పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ మండల అధ్యక్షులు దేవదాసు, శోకాధికారి, అమరా వతి, కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి బాధాకరం

- పీలేరు ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు రాయచోటి - చిత్తూరు జాతీయ రహదారి సంబేపల్లి సమీపం కారు ప్రమాదంలో పీలేరు హెచ్ ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందడం బాధాకరమని తెలుగుదే శం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మె ల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె పీలేరు నుంచి పిజి ఆర్ఎస్ కార్యక్రమానికి రాయచోటి వెళు తుండగా కారు ప్రమాదంలో మృతి చెందడం తో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే హు టాహుటిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆమె కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె విధులలో నిర్వహించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కొనియాడారు.

నగర ప్రజలు ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఆస్తిపన్ను/ఖాళీస్థల పన్ను యజమానుదా రులు 2025, 2026 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి మొదటి రెండవ అర్థ సంవత్సరముల అస్తి పన్నులను ఏక మొ త్తంగా చెల్లించు వారికి 5% రాయితీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జీవో నెంబర్ 267, తేది: 04.04.2025 న కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున సదరు 5% రాయితీకి సంబంధించిన సదా అవకాశం తేది:30 వరకు ఉన్నందున కడప నగరపాలక సంస్థ కార్యాలయములో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కౌంటర్ల యందు లేదా సంబందిత వార్డు సచివాలయము నందు లేదా ఆన్‌లైన్ ద్వారా సీడీఎంఏ డాట్ జీవోవీ డాట్ ఇన్ ద్వారా లేదా పురమిత్ర ఆప్ ద్వారా గాని ఆస్తిపన్నులు/ఖాళీ స్థల పన్నులను చెల్లించి 5% రాయితీ సదావకాశాన్ని వినియోగిం చు కొనవలసినదిగా నగర ప్రజలను కమిషనర్. మనోజ్ రెడ్డి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

విశాలాంధ్ర -మదనపల్లె: సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా దేశవ్యాప్తం గా మార్చ్ 23 నుండి ఏప్రిల్ 14 వరకు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక వ్యతిరేక విధానాలపైన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుం దని, అందులో భాగంగానే ఈనెల తొ మ్మిదో తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించబో తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేం ద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక శ్రామిక రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొ రేట్ వర్గానికి సంపదను దోచిపెడుతున్నా రన్నారు. ఇంకోపక్క మతాల మధ్య విద్వే శాలను రెచ్చగొడుతూ మతసామరస్యాన్ని దెబ్బ తీస్తూ, మత రాజకీయాల చేస్తూ మతాలపైన రాజకీయ లబ్ధి పొందు తున్నారని అన్నారు. నోట్ల రద్దుతో ప్రా రంభమైన బిజెపి కార్పొరేట్ విధానాలు నేటి వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ వరకు చూస్తే మతవిద్వేశాలకు దారి తీసే అం శాలు లేద, కార్పొరేట్ల ప్రయోజనాల కో సం తీసుకొచ్చిన బిల్లులే తప్ప, ప్రజా ప్రయోజనానికి ఉపయోగపడే ఏ ఒక్కటీ చేయలేదన్నారు. ఈ రాష్ట్రంలో టిడిపి వైసిపి జనసేన పార్టీలో నరేంద్ర మోడీకి గులాంగిరి చేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్ర యోజనాలను ఎక్కడ గాని పట్టించుకున్న పరిస్థితి కనిపించలేదన్నారు. వీరికి నరేం ద్ర మోడీ అంటే భయమని,వీరి పైన అవినీతి కేసులు ఉండటంవల్ల రాష్ట్ర ప్రయోజనాల్ని కేంద్రం ముందు తాకట్టు పెడుతున్నారని ఈ మూడు పార్టీలు రాష్ట్ర భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టు తున్నారని అన్నారు. ప్రజలు వాస్తవ పరి స్థితిని గమనించాలని ఈనెల తొమ్మిదో తేదీ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాల యం ముందు జరిగే ధర్నా కార్యక్రమా నికి ప్రజలు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి సూరి తిరుమల పాల్గొన్నారు.

హతవిధీ ఏమిటీ కొండల దీనస్థితి

విశాలాంధ్ర - రామసముద్రం: హతవిధీ ఏమిటి ఈ కొండల దీనస్థితి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రకృతి వరప్రసాదంగా అందించిన కొండలకు రామసముద్రం మండలంలో అనునిత్యం ఎక్కడో ఒకచోట నిప్పు పెడుతూనే ఉన్నారు దీంతో కొండలు ఆశ్రయించుకుని జీవిస్తున్న వన్యప్రాణులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి పక్షులు నిరాశ్రయితను అనుభవిస్తున్నాయి సోమవారం పెద్దకురప్పల్లి పంచాయతీ కురప్పల్లె గుట్టకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కొండ అగ్నికి ఆహుతైంది కొండ సమీపంలో మట్లవారిపల్లి బొంపల్లి బసవన్న కట్ట గ్రామాలు ఉండడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మిట్స్‌లో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె స మీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్)లోని కంప్యూట ర్ సైన్స్, ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు ఔరా -2కె 25 జాతీయ స్థాయి సాంకేతిక సింపో జియంను నిర్వహించడం పట్ల గర్వంగా ఉంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా బెంగళూరులోని సిమెన్స్‌లో డేటా ప్రొఫెషనల్ మరియు రీసెర్చ్ ఇంజనీర్ అయిన అరుణ్ పాండియన్ ఆర్ పాల్గొ న్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన గానే అదేదో సాఫ్ట్వేర్ ఇంజినీర్ల భాష అని, ప్రతి ఒక్కరు తెల్లారి లేచిందగ్గ ర్నుంచి రాత్రి పడుకునేదాకా అడుగడు గునా అది మన వెన్నంటే ఉంటోంది అనే విషయాన్నీ గ్రహించాలని అన్నారు. కృత్రిమమేధని అదనంగా చేర్చితే దాని విలువ ఏకంగా రెట్టింపు అవుతోంది. అందుకే విద్య నుంచి వైద్యం వరకూ, వ్యాపారం నుంచి వ్యవసాయం వరకూ ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రమే యం లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదు అని అన్నారు. విద్యార్థులు నూత న పరిశోధనలు చేయాలని అన్నారు. డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, ఏఐ - ఆధారిత పరిశోధన లలో వారి అను భవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వాస్తవ ప్రపంచంలో ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు, దాని అనువ ర్తనాల గురించి విలువైన అంతర్దృష్టు లను అందించారు. దేశ వ్యాప్తంగా ఉన్న వర్ధమాన సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతిక ఆవిష్కరణ, సహకార అభ్యా సం, ఆలోచనల మార్పిడిని పెంపొందిం చడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ను ఏ ర్పాటుచేసినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నాథం అన్నారు. ఈ సింపో జియంలో విస్తృత శ్రేణి సాంకేతిక సెష న్లు, పేపర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు, పాల్గొనేవారిలో సృజనాత్మ కత, ఆవిష్కరణలను ప్రేరేపించే దానికి రూపొందించబడిన ఆకర్ష ణీయ మైన పోటీలను ఈ కార్యక్రమంలో నిర్వహిం చారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథన్, కోర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులను తనిఖీ చేసిన డిపిఓ రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-సిద్ధవటం: ఒంటిమిట్ట సీతారా ముల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని కడప చెన్నై జాతీయ రహ దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పారిశు ద్ధ్యాన్ని ప్లాస్టిక్ వంటి పదార్థాలు తొలగింపు పనులను భాకరాపేట, బొగ్గిడి వారి పల్లి, కనుములోపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప నులనుజిల్లా పంచాయతీ అధికారి రాజ్య లక్ష్మి సోమవారం పనులను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం డిపిఓ భాకరాపేటలో మాట్లాడుతూ ఒంటి మిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా కడప చెన్నై జాతీయ రహదారి జేఎంజే కాలేజీ సమీపం నుండి ఒంటిమిట్ట గ్రామం వరకు రహదారి ఇరువైపుల ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను బ్రహ్మోత్సవాలు దృష్టిలో పెట్టుకొని గత మూడు రోజులుగా పనులు కొనసాగుతున్నాయని పనులలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని పనులు రెండు రోజు లలోపు పూర్తి చేయాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ విజయ భాస్కర్, మండల విస్తరణ అధికారి మెహ తాబ్ యాస్మిన్ పంచాయతీ సెక్రటరీలు రాజేష్, శివయ్య, రిహాన్ పాల్గొన్నారు.

రోష్నీ స్కీం పునఃప్రారంభించి ఉర్దూ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 2001లో సీఎం చంద్రబాబు నాయుడు ఉర్దూ భాషాభివృద్ధి కోసం రోష్నీ స్కీం ప్రారంభించి, రూరల్, అర్బన్ మైనార్టీ పరిసర ప్రాంతాలలో దాదాపు 300 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు స్థాపించి, ప్రతి పాఠశాలకు రెండు ఉర్దూ ఎస్జీటీ పోస్టులు మంజూరు చేశారని రోష్నీ స్కీం పునఃప్రారంభించి ముస్లిం మైనారిటీ ఏరియాలలో కనీసం 500 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ప్రతి పాఠశాలకు రెండు ఉర్దూ ఎస్జిటి పోస్టులతో సహా ప్రారంభించాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ ముష్తాక్ హుసేన్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్ లు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. 1997లో సీఎం చంద్రబాబు నాయుడు స్పెషల్ ఉర్దూ డీఎస్సీ నిర్వహించి దాదాపు 1000 ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని,2025లో మెగా డీఎస్సీ లో భాగంగా స్పెషల్ ఉర్దూ డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన అధికారులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సదుం మండలం కలకటవారిపల్లిలో రాజ్యాంగ నిర్మాత "డాక్టర్" బాబా సాహెబ్ అంబద్కర్ విగ్రహాన్ని అధికారులు దగ్గరుండి తొలగించిన వైఖరిని ఖండిస్తూ విగ్రహాన్ని తొలగించడానికి కారకులైన తహశీల్దార్, సిఐ, ఎస్ఐలపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని నేడు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పీలేరు రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం స్థానిక తహశీల్దార్ భీమేశ్వర్ రావ్ అందుబాటులో లేకపోవడంతో పి. రామ్మోహన్‌కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా నాయకులు తుమ్మల ధరణ్ కుమార్, తపాయి వెంకటేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రిందట సిబ్బాల ఎర్రయ్య తన సొంత ఖర్చులతో నాలుగు లక్షల రూపాయలు వ్యయం చేసి నిలువెత్తు "డాక్టర్" బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తన స్వగ్రామం చిత్తూరు జిల్లా సదుం మండలం కలకటవారిపల్లిలో గ్రామప్రజల సమ్మతితో విగ్రహాన్ని ప్రతిష్టించారు గత రెండు నెలలుగా అదే ఊరికి చెందిన గౌరపర్తి ప్రభాకర్ విలేఖరి అని చెప్పుకొనే వ్యక్తి స్థానిక రెడ్డి సామాజిక అగ్రకులాల ప్రలోభాలకులోనై విగ్రహాన్ని తొలగించాలని కుట్రపన్నాడు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేశాడు పీలేరు, మదనపల్లి, చౌడేపల్లి, తిరుపతి, ప్రాంతాల నుంచి ఎస్సీ సంఘాల నాయకులు వచ్చి ఆప్రయత్నాన్ని నిలుపు దల చేశారు ఐతే 4వ తేదిన శుక్రవారం నాడు గౌరపర్తి ప్రభాకర్ కు వత్తాసు పలుకుతూ అంబేద్కర్ గారి విగ్రహాన్ని తొలగించడానికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఉన్నాయని కలకట వారిపల్లి గ్రామస్తులను మహిళలను బెదిరించి భయభ్రాంతులను గురిచేసి స్థానిక తహశీల్దార్ మారుప్ హుస్సేన్, చౌడేపల్లి రూరల్ సి.ఐ. రాంభూపాల్, సదుం ఎస్ఐ. షేక్ షావాలి జేసీ.బి.తో పెకలించి కింద పడేసి రెండు ముక్కలు చేసారు అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరచిన అధికారులపై చర్యలు తీసుకోని వెంటనే పడకోసిన విగ్రహాన్ని ఎదాస్థానంలో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము లేనియెడల మాలమహానాడు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ముల్లంగి క్రిష్టయ్య, నగరిమడుగు సుభాష్, షేక్ బోడేషా వలి, ఎద్దుల మహేష్ యాదవ్, గుండ్లూరు రాజేశ్వరి, షేక్ షాహిన్ షా, దప్పేపల్లి ఆనంద్, మద్దెల బాల గంగాధర్,జెట్టి దుర్గాప్రసాద్,షేక్ అక్రమ్ బాషా, షేక్ మస్తాన్ సాహెబ్, గుండ్లూరు హరిబాబు,అర్పింటి రెడ్డెప్ప, కొప్పల వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గురువు గొప్పతనానికి నిలువెత్తు సాక్ష్యం ఆ హెచ్ఎం

విశాలాంధ్ర-లింగాల: గురువు గొప్పతనానికి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొగసాటి ప్రసాద్ నిలువెత్తు సాక్ష్యంగా నిలిచారు. వివరాల్లోకి వెలితే..గ్రామంలో ఎస్సీ కాలనీ ఉంది. ఆ కాలనీలో జలంధర్ అను విద్యార్థి అక్కడే 6వ తరగతి చదువుతున్నాడు. ఆ విద్యార్థి సరిగ్గా పాఠశాలకు హాజరుకాలేదు. ఈ విషయం తెలుసుకున్న హెచ్ఎమ్ ప్రసాద్ స్వయంగా సోమవారం స్వయంగా సదరు విద్యార్థి ఇంటికి వెళ్లారు. విద్య ఆవశ్యకత గురించి విద్యార్థి తల్లిదండ్రులకు విశదీకరించారు. అనంతరం ఆ విద్యార్థి పాఠశాలకు వెళ్లేందుకు మనస్ఫూర్తిగా అంగీకరించడంతో ఆయనే స్వయంగా మోటారుబైకుపై పాఠశాలకు తీసుకెళ్లారు. సాధారణంగా పాఠశాలకు వెళ్లని విద్యార్థులను పిలిపించడమా లేక మరెవరి సహాయంతో తీసుకుంటారు. కానీ ఆ విద్యార్థి భవిష్యత్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. తన వంతు బాధ్యతగా హెచ్ఎమ్ స్వతహాగా విద్యార్థి ఇంటికి వెళ్లి ఆ విద్యార్థిని పాఠశాలకు తీసుకెళ్లడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తంచేశారు. అందరికీ విద్య మనందరి బాధ్యత అన్న స్ఫూర్తిగా తాను ఈ నిర్ణయం తీసుకున్నానని హెచ్ఎమ్ ప్రసాద్ ఈ సందర్భంగా వెల్లడించారు.

తొండూరులో ఆరోగ్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు గ్రామంలోని రెండో అంగన్వాడీ కేంద్రము నందు సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల సమావేశంలో హెల్త్ ఎద్యుకేటర్ మల్లయ్య ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రాధాన్యత, "ఆరోగ్యకరమైన ప్రారంభం- ఆశాజనకమైన భవిష్యత్తు". అనే అంశంపై వివరించారు. సమాజంలో మాతా, శిశు మరణాలు, పోషకారలోపం లేని సమాజం, పరిశుభ్రత పాటించడం ద్వారా కీటక వ్యాధులు లేని, బహిరంగ మలవిసర్జన రహిత సమాజ కొరకు ఆరోగ్యకరమైన, ఆశాజనక మైన భవిష్యత్తు తదితర అంశాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మాతా, శిశు మరణాలు లేని సమాజం - మన లక్ష్యం, పరిసరాల పరిశుభ్రత - ఆరోగ్య భద్రత, వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ, శుక్ర, కళావతి, అంగన్వాడీ కార్యకర్త గురు తేజ, కుమారి ఆశా కార్యకర్త, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

చర్మకారుల సంఘ నూతన అధ్యక్షుడుగా మూన్నెల్లి గురవయ్య

విశాలాంధ్ర - బద్వేలు: టిడిపి సమన్వయకర్త రితేష్‌రెడ్డి ఆదేశాల మేరకు చర్మకారుల సంఘం నూతన అధ్యక్షుడిగా మున్నెల్లి గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా గురవయ్యను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ తన తండ్రి కేశవయ్య చర్మకారుల సంఘం అధ్యక్షుడిగా ఇంతగానో కృషి చేశాడని ఆయన మరణించడం తర్వాత నా మీద నమ్మకంతో టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు సంఘ సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని చర్మకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు తన ఎన్నిక కు కృషి చేసిన సమన్వయకర్త రితేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగిపోగు నరసింహులు కోడూరు యేసు రత్నం జాల రాజన్న చర్మకారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అర్బన్ సిఐని కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ సిఐగా చాంద్ బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ చాంద్ భాషాను రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వల్లి టిడిపి నాయకులు కంబల్లె.గంగాధర్ రెడ్డి, షేక్.సమద్ లు కలిసి దుశాల్వా తో సత్కరించి పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల సహకారం, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు తలెత్తకుండా ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని వారితో పలు విషయాలను ముచ్చటించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: ఒకపక్క వేసవికాలం పూర్తిగా రాకమునుపే భానుడి ప్రతాపం తో ప్రజలు అల్లాడిపోతున్నారు ఎంతోమంది ప్రజలు వడదెబ్బ తగిలి ఇబ్బందులు పడుతున్న సమయంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేవా సంస్థ వారు తాగేందుకు మంచినీటితో పాటు మజ్జిగ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఇలా మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసి వికలాంగులకు, పేద ప్రజలకు వృద్ధులకు అందించడం వారి సేవలో భాగమైంది నేడు కూడా పులివెందుల అంబకపల్లి రోడ్డు లోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు విద్యుత్ జిల్లా ఉద్యోగులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వీరికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి గురు మోహన్ రెడ్డి, విజయలక్ష్మి, బేగం, జగన్మోహన్ రెడ్డి, అశోక్ బాబు, దామోదర్, సుధాకర్ రెడ్డి పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేసవిలో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి హామీనిచ్చారు. వేంపలిలో 15రోజులుగా నీరు రావడంలేదని వేంపల్లి రెడ్డయ్య కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో అటుగా వెళుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రెండు మూడు రోజుల్లో శాశ్వితంగా మంచి నీరు అందించేలా పరిష్కారం చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. అలాగే ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా రెండు రోజుల పాటు వాటర్ ట్యాంకుల ద్వారా ప్రస్తుతం నీటిని రెడ్డయ్య కాలనీ వాసులకు సరఫరా చేశారని వెల్లడించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలోని సంగం వీధికి చెందిన నామ శ్రీనివాసులుకి క్యాన్సర్ వ్యాధి వైద్య నిమిత్తం రూ.5 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సి చెక్కును సోమవారం ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడంతో లబ్ధిదారు కుటుంబం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాధవరం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మి నరసయ్యకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కడప పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి సోమవా రం ఓ ప్రకటనలో తెలిపారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా మాధ వరం -1 పంచాయతీలోని ప్రధాన రహదారిలో పారిశుధ్య పనులు చేపట్టడంలో విఫలమయ్యారన్నారు. తన వి ధులను సక్రమంగా నిర్వర్తించనందున అండర్ రూల్ 20 ఆఫ్ సీసీఏ రూల్స్ 1991 నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీ నరసయ్యకు ఇచ్చిన షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

వేంపల్లి సీఐగా నరసింహులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పోలీస్‌స్టేషన్ సీఐగా నరసింహులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ చాంద్‌బాషా పులివెందులకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పులివెందుల స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నరసింహులును ఇక్కడ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

అర్బన్ స్టేషన్ సీఐగా చాంద్‌బాషా

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐగా చాంద్‌బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ విధు లు నిర్వహించిన సిఐ నరసింహులు వేంపల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో సీఐ చాంద్ భాష బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు. జూదం, మట్కా బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పాస్‌పోర్టు నెంబరు L8412057 కంచమరెడ్డి శ్రీ హర్షిత D/o రసూల్ రెడ్డి, పొట్లదుర్తి గ్రామం, ఎర్రగుంట్ల మండలం, కడప జిల్లా అను పేరు మీద గల పాసుపోర్టు ప్రొద్దుటూరు బైపాస్‌లో పోయినది. పాస్‌పోర్టు ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింద సెల్ నెంబరుకు తెలుపగలరు.

సెల్: 96189 00893.

పాస్‌పోర్టు దారిపోయినది

షేక్ రియాజ్, S/o షేక్ మౌలాలి, డోర్ నెంబర్ 16-87, మహబూబ్ నగర్, రంగసముద్రం, పోరుమామిళ్ల మండలం, కడప జిల్లా, పిన్ కోడ్ - 516193. నేను పోరుమామిళ్ల బస్టాండు దగ్గర జిరాక్స్ సెంటర్ నందు V5858153 నెంబరు గల నా ఒరిజినల్ పాస్‌పోర్టును 28-03-2025 తేదీన పోగొట్టుకున్నాను. ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల పైన గల అడ్రస్‌కు గానీ క్రింద తెలుపబడిన నా ఫోన్ నెంబర్‌కు గానీ తెలియజేయగలరని మనవి.

నా ఫోన్ నెంబర్: 9491968738

మానవతా ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర - సుండుపల్లె: వేసవిలో ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా మండల కేంద్రానికి వచ్చేటువంటి ప్రజల సౌకర్యార్థం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండల ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, డాక్టర్ ఫరాఖానం చలివేంద్రము ప్రారంభించారు. ప్రజలకు చల్లని మజ్జిగను అందజేశారు, వేసవికాలం ముగిసే వరకు ప్రతి రోజు క్రమం తప్పకుండా చల్లని నీరు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని మానవతా సంస్థ ప్రతినిధులు,కార్యదర్శి హరికుమార్ కోశాధికారి నరసింహులు, కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథరెడ్డి, రెడ్డప్పనాయుడు, నాగేశ్వరరావు, అరిఫుల్ల, సుబ్రహ్మణ్యం, సూరిఆచారి, శివకుమార్, వసంతరెడ్డిలు పాల్గొన్నారు.

సగినాల బిషప్ పట్టాభిషేకానికి తరలిరావాలి

- కడప మేత్రాసన వికార్ జనరల్ మోన్సిగ్నోర్ తలారి బాలరాజు, కోశాధికారి ఫాదర్ సంబటూరు సురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఈనెల 9వ తేదీ బుధవారం వైభవంగా జరగనున్న సగినాల పాల్ ప్రకాష్ బిషప్ అభిషేక మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విరివిగా తరలి రావాలని, కతోలిక మేత్రాసన వికర్ జనరల్ తలారి బాలరాజు, కోశాధికారి సంబటూరు సురేష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం మరియాపురం బిషప్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ కడప డయాసిస్ కు నూతన కాపరిగా విశ్వశ్రీ సభ కాపరి పోపు ఫ్రాన్సిస్ ద్వారా సగినల పాల్ ప్రకాష్ ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ మహోత్సవం మరియాపురం, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కంబ్లిస్ ప్రాంగణంలోని అరులయ్య వేదికపై, జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా వాటికన్ నుండి పోప్ దూత లియోఫోల్డ్ జిరెల్లి ముఖ్య అతిధిగా, ప్రధాన అభిషేక పీఠాధిపత్తులుగా, హైదరాబాద్ మేత్రాసనానికి చెందిన కార్డినల్ పూల అంతోని, సహాయ అభిషేక పీఠాధిపతు లుగా బిషప్ డాక్టర్ గాలి బాలి, నెల్లూరు బిషప్ డాక్టర్ మోషేస్ డి ప్రకాశంలు పాల్గొంటున్నారని తెలిపారు. అంతేకా కుండా ముఖ్య ప్రసంగికులుగా విజయ వాడ మేత్రాసనానికి చెందిన పీఠాధిప తులు డాక్టర్ జోసఫ్ రాజారావు, హాజరవుతారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు నుండి దాదాపు 20మంది బిషప్‌లు పాల్గొంటున్నారని తెలియ జేశారు. ఈ మహోత్సవం 9వ తేదీ బుధవారం ఉదయం 9గంటలకు ఊరేగింపుగా బయలుదేరి 10గంటలకు దివ్యబలిపూజ, నూతన పీఠాధిపతుల అభిషేకం ప్రతిష్ట ఉంటుందని చెప్పారు మధ్యాహ్నం 1గంటకు ఆహ్వానితులకు, ప్రజలకు గొప్ప ప్రేమ విందు ఉంటుందని అన్నారు. పట్టాభి షేకాని వచ్చే వారి వాహనా లను బిల్టాప్ సమీపంలోని పుత్త ఎస్టేట్, ఈద్గా ప్రాంతాలలో పార్కింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిరుపతి విచారణ గురువు ఫాదర్ ఆనంద్, ఎర్రగుంట్ల విచా రణ గురువు ఫాదర్ ఇట్టా మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

- డాక్టర్ రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర - పీలేరు: జీవన నైపుణ్యాలు ఇవి చెప్పుకోవడానికి చిన్నవైన, ఆచరిస్తే జీవితంలో పెద్ద ఫలితాలను ఇస్తాయని డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పీలేరు లోని సీయస్ఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు "అలసట నుండి - ఆనందం వైపు" అంశంపై అవగాహన, ర్యాలీ కార్యక్రమాలు విద్యార్థుల సహకారంతో నిర్వహించారు. మానసిక, శారీరక ఆరోగ్యం ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా పొందాలంటే, తగినంత నిద్ర, శారీరక శ్రమ, బలానిచ్చే పోషకాహారం ,మద్యం ధూమపానం లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకొని, వాటికోసం నిరంతరం శ్రమించడం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని అన్నారు.

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రతి ఒక్కరికి ప్రస్తుత రోజుల్లో ద్విచక్ర మోటార్ వాహనాలు ఎంతో అవసరంగా మారిపోయాయని సురక్షితంగా ప్రయాణం చేయాలంటే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం ఎంతో ఉందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా అన్నారు. ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అబ్దుల్ రాయల్ కరిముల్లా ఆధ్వర్యంలో యస్ టీ యు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ భాష చేతుల మీదగా ద్విచక్ర వాహనదారులకు కరపత్రాలను కడప నగరంలోని మద్రాసు రోడ్డులో వాహనదారులకు అవగాహన కల్పించారు, సందర్భంగా ఇలియాస్ భాష మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించినచో మన శరీరంలోని ముఖ్య భాగాలను కాపాడుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహబూబ్ బాషా, పిడి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

- ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-నందలూరు: గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఎంపీడీవో రాధాకృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్యుత్ వంటి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల సమస్యలపై తనకు ఎవరైనా ఎప్పుడైనా కలవచ్చని సూచించారు. అధికారులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగితే మెరుగైన అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గడికోట ఉషారాణి, వైస్ ఎంపీపీలు తుమ్మల భావన శ్రీధర్, అనుదీప్, తహసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీటీసీలు సోమిశెట్టి సునీత, రమేష్ రెడ్డి, సుభాన్‌భాష, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

చిత్రకళా ఉత్సవంలో వైవీయూ విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్ర మంత్రి నుంచి ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ: రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళా ఉత్సవంలో యోగి వేమన విశ్వవిద్యాలయం, లలిత కళా విభాగం విధ్యార్థులు చిత్రాలు వీక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. వైవియు విద్యార్థుల పెయింటింగ్స్‌ను సందర్శకులు మెచ్చుకొని కొనుగోలు చేశారు. ప్రతిభ చూపిన వైవీయూ బిఎఫ్ఏ విధ్యార్థి ముత్యంకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టూరిజం సాంస్కృతిక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ శాలువా కప్పి అభినందించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు విధ్యార్థులు దాదాపు రెండు వందల చిత్రాలను ప్రదర్శించారు. లలితకళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు, అధ్యాపకులు సి. హెచ్. వెంకటేశ్, బిఈరప్ప ప్రదర్శనలో మార్గదర్శకం వహించారు. అలానే 5 వ తారీఖున విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, డ్రీం ఆర్ట్ గ్యాలరీ సంయుక్తంగా " పర్యావరణ పరిరక్షణ" పై నిర్వహించిన పెయింటింగ్ వర్క్ షాప్‌లో విధ్యార్థులు దండుమేను ముత్యం, ఆర్. పునీత్‌లు పాల్గొని ప్రతిభ చూపారు. ఈ సందర్భరా నిర్వాహకులు విధ్యార్థులను మేమేంటో లతో సత్కరించారు. విధ్యార్థులు చూపిన ప్రతిభ పట్ల విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథ రెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

నియోజకవర్గ ప్రజలు గర్వించేలా అభివృద్ధి చేస్తాం

- గండికోట నుంచి 1800 కోట్లతో నియోజకవర్గానికి తాగునీరు
- ముస్లింల సహాయం మరువలేనిది: ఎమ్మెల్యే నల్లారి కిషోర్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు అభివృద్ధికి నోచుకోని గత ఐదేళ్ల అంధకార ప్రభుత్వాన్ని పారద్రోలుతూ కూటమి ప్రభుత్వానికి అధికారంలోకి తీసుకొచ్చినన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, తాగునీరు, విద్యుత్ సబ్ స్టేషన్‌లు, సిసి రోడ్లు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మౌలిక సదుపాయాలతో పాటు పీలేరు పట్టణంలో4 కోట్ల పది లక్షల రూపాయల వ్యయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నాయకులు భూములు ఆక్రమించు కోవడం, అమ్ముకోవడం తప్ప చేసిందేమీ లేదని అభివృద్ధి శూన్యమని అన్నారు. పీలేరు పట్టణంలోని ఈద్గా ఆవరణలో 20 లక్షలతో సి సి రోడ్లు, ఎన్టీఆర్ కాలనీలో 40 లక్షలతో సిసి రోడ్లు, త్రాగునీటి బోరు వేయడం, గూడరేవుపల్లి గ్రామం పుట్టావాండ్లపల్లి దగ్గర 5, ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ 33 /11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి శ్రేణులు సంబంధిత అధికారులతో ప్రారంభించి శ్రీకారం చుట్టారు. కడప జిల్లా గండికోట నుండి 1800 కోట్లతో పీలేరు నియోజకవర్గానికి త్రాగునీరు అందించడానికి గుర్రంకొండలో సంపు ఏర్పాటు చేయడం జరిగిందని, టెండర్లు కూడా పూర్తి అయ్యాయని పీలేరు నియోజకవర్గంలోని 6మండలాలకు త్వరలో తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు గర్వించేలా అభివృద్ధి పనులు చేపడతానని అవకాశమొస్తే అది ప్రజల కోసమే ఉపయోగిస్తానని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికిమూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారందరికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మదనపల్లి రోడ్డు మార్గంలోని ఈద్గా ఆవరణలో 20 లక్షలవ్యయం తో సిసి రోడ్లు వేసి పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండి నాకు సహాయ సహకారాలు అందించి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. పీలేరు పట్టణంలోనే కాదు నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు అందరికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఆయన అన్నారు. పలువురు ముస్లిం మత పెద్దలు, కూటమి శ్రేణులు ఆయనకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పీలేరు పట్టణంలో ఈద్గాకు కాంపౌండ్ వాల్ కోసం మరిన్ని నిధులు వెచ్చించి పనులు పూర్తి చేపిస్తానని ఆయన ముస్లిం లందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన మహిళలకు ఏం సమస్యలున్న నా దృష్టికి తీసుకురావాలని సమస్యల కు పరిష్కార మార్గం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డుమీద తట్టడు మట్టి వేసేందుకు కూడా గతిలేక అంగలార్చిన జగన్ పాలన నుంచి రాష్ట్రం మొత్తం మీద పౌర సౌకర్యాల కల్పనలో కూటమి ప్రభుత్వం నమ్మకం కలిగించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సఫలీకృతుడయ్యారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే గాడి తప్పిన పాలనా రథాన్ని మళ్లీ పట్టాలెక్కించడంలో చంద్రబాబు ప్రతిభను మెచ్చుకునే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు.

లక్ష్య సాధన కోసం పట్టుదలతో కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదిగాలి

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ, కడప కుడ చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర– రైల్వేకోడూరు: విద్యార్థిని విద్యార్థులు లక్ష్య సాధన కోసం పట్టుదలతో అంకితభావంతో కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదిగాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేశారు.కె బుడుగుంటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 42 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. ఈ నెల 15 లోపు ఎలక్ట్రికల్ వెహికల్ వాహనాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.డిగ్రీ కళాశాల పై భాగంలో నుంచి వచ్చే 6 లైన్లు జాతీయ రహదారితో ఈ ప్రాంతానికి మహర్దశ రానున్నదన్నారు.ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి,సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యం అధ్వర్యంలో ఎమ్మెల్యే కి, చైర్మెన్ కు శాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సిఐ కె హెమసుందర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు, రూపానందరెడ్డి పిఏస్ వేణు,తిరుపతి శేఖర్,కొలవల సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎం భాస్కర్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్, లెక్చరర్స్ బృందం డాక్టర్ మోషే,సుబ్రమణ్యంరాజు, ప్రేమలత,జి దయానందం, శివయ్య,విశ్వనాథ్, సురేంద్ర,శ్రావణి,విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

9న సీపీఐ నిరాహారదీక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఈ నెల9వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపడుతున్నట్లు నియోజకవర్గ ఆ పార్టీ కార్యదర్శి ఎం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. పేదలకు రెండు సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని రెండు ఎకరాల సాగుభూమి మంజూరు చేయాలని కోరుతూ అలాగే టిడ్కో ఇళ్లకు మరమ్మత్తు పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని ఎన్టీఆర్ కాలనీలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ నిరాహార దీక్షకు సంకల్పించినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. లబ్ధిదారులు ఉదయం 9 గంటలకే రెవెన్యూ కార్యాలయం చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఎండాకాలం నిండుకుండలా ఎర్ర చెరువు

పుట్టా సుధాకర్ యాదవ్ ముందు చూపే నేడు చెరువు కళకళ

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలు గతంలో ఏప్రిల్ నెలలో నీటి కోసం నిద్రలేని రాత్రులు ట్యాంకర్ల కోసం పరుగులు తీశారు.నేడు ఆ పరిస్థితి లేకుండా హాయిగా చింతలేని జీవితాన్ని గడుపుతున్నారు. ఎప్పుడు మోటార్ వేసిన నీళ్లు వస్తున్నాయి అంటే ఆయన ముందు చూపే కారణం అన్నారు.రాజు తెలివంతుడైతే రాజ్యం సుభిక్షంగా ఉంటుందంటారు.నేడు ఎర్ర చెరువే కాదు గ్రామాలలోని చెరువులు సైతం కలకలలాడుతున్నాయి.దీనితో గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి తద్వారా పంటలు పండించుకుంటున్నారు. గతంలో బోరు బావులు వేసుకొని నీరు పడక రైతులు అప్పులు చేసుకునేవాళ్లు నీళ్ల తగ్గడంతో పైపులు దింపుకుంటూ అవస్థలు పడేవారు. ఇప్పుడు రైతుల సంతోషపడుతున్నారు.పల్లెల్లో ప్రజలు సైతం నీటికి ఇబ్బంది లేకుండా తాగునీరు తాగుతున్నారు.అభివృద్ధి ఆకాంక్షిస్తూ ప్రజల శ్రేయస్సు అవసరాలను ముందుగానే గ్రహిస్తూ చెరువులను నింపిన ఎమ్మెల్యేను సుధాకర్ యాదవ్ ని ప్రజలు హర్షిస్తున్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతదేహానికి

శ్రద్ధాంజలి ఘటించిన రామ శ్రీనివాస్

విశాలాంధ్ర– రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రభుత్వ ఏరియల్ ఆసుపత్రిలో రమ మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ నియోజక వర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ పీలేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుండగా సంబేపల్లి మండలం, ఎర్రగుంట్ల సమీపంలో ఇరువైపులా ఎదురెదురుగా రెండు కార్లు రోడ్డు ప్రమాదం జరిగి మృతి చందడం చాలా బాధాకరమంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. తదనంతరం గాయపడిన వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన విషయానికి గల కారణాలు సమీపంలో ఉన్న వారితో పాటుగా సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు జనసేన, కూటమి శ్రేణులు బుల్లెట్ విజయ్, నిర్మల్, జి.శ్రీనివాసరాజు,చెన్నకృష్ణ, వెంకటేష్, ప్రకాశ్, సురేష్, కార్తీక్, సంజయ్ జనసైనికులు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-బి. కొత్తకోట స్థానిక పిటీఎం రోడ్, కట్టెల మిషన్ సమీపములో గల కాళీ ప్రదేశంలో సోమవారంబీ కొత్తకోటకు చెందిన ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు. వారిని అరెస్ట్ చేశారు వారి నుండి 32500 రూపాయలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ భాస్కర్ నాయక్ తెలిపారు.

పల్లా శ్రీనివాసులు యాదవ్‌ను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర -అట్లూరు :కడప జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ,బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీసమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి కడప ఆర్ ఎం బి గెస్ట్ హౌస్‌లో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలో ఉండగా నీ చరిత్ర అందరికి తెలుసు

కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో పోలీసులకు, అధికారులను ఎంతగానో ఉపయోగించుకున్న నీ చరిత్ర అందరికి తెలుసునని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి విమర్శించారు. సోమవారం సాయంత్రం కొర్రపాడు రోడ్డులోని ఆయిల్ మిల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొనిరెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీకి సంబంధించిన 13వ వార్డు ఎన్నికలో ఎంతమంది పోలీసులను ఉపయోగించుకున్నారో అందరికి తెలుసు అన్నారు. అయినా 13వ వార్డు అభ్యర్థి తన కుమారుడిని ఆ వార్డు ప్రజలు గెలిపించుకు న్నారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, దస్తగిరి, పొట్టు లక్ష్మిరెడ్డి, భాస్కర్, మునీర్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర – మైదుకూరు : పాలిటెక్నిక్ కోర్సులలో చేరుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణా మండలి వారిచే ఏప్రిల్ 30,న నిర్వహించబడు ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు చివరి తేదీ 15 ఏప్రిల్, కాగా, ప్రభుత్వ పాలిటెక్నిక్, మైదుకూరు సిబ్బందిచే నిర్వహించ బడుచున్న ఉచిత శిక్షణా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని ప్రిన్సిపాల్ డా. కే.వి. సుబ్బారావు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి విద్యార్థులు హాజరు కావాలని కోరారు.ఇప్పటి వరకు 47 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ శిక్షణాలయంలో పాల్గొంటున్నారు. ఈ శిక్షణ ఈనెల 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఉపాధ్యాయులు డా. హెన్రీ థామస్, శోభావతి, బేబీ శాలిని, సుభాష్ చంద్ర బోస్ పాల్గొన్నారు.

భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర– ఒంటిమిట్ట : 11వ తేదీ జరగబోయే రెండో అయోధ్యగా పేరుగాంచిన శ్రీ కోదండరామయ్య సీతారామ కళ్యాణము జరుగుచున్న ఆ కళ్యాణం తిలకించుటకు చుట్టుపక్కల నుంచి జిల్లా నుంచి వందలాది మంది వస్తున్నారు కనుక వారికి బస్సు సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని ప్రార్థిస్తున్నాము..సిద్ధవటము మండలం నందలూరు ఒంటిమిట్ట మండలాలలో చుట్టుపక్కల పల్లెల నుండి చింతరాజుపల్లి, గుడ్డి గారి పల్లి, కోనరాజు పల్లి, ఇబ్రహీంపేట,సాలబాద్ గ్రామాలలో బస్సు సౌకర్యం కల్పించాలని ఒంటిమిట్ట మండల బిజెపి సీనియర్ నాయకులు మరియు ఒంటిమిట్ట నీటి సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి.

హత్యాయత్నం కేసులో మరో ఇద్దరు ముద్దాయిల అరెస్ట్

విశాలాంధ్ర – ఖాజీపేట : మార్చి 31 వ తారీఖున ఖాజీపేట మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో గల పిడబ్ల్యుడి బంగ్లా ఎదురుగా నివాసం ఉంటున్న కల్లూరు సౌభాగ్య, ఆమె డ్రైవర్ శివకృష్ణలపై కడపకు చెందిన కొందరు వ్యక్తులు ఇంటిపై కత్తులు కట్టెలతో దాడి చేసి ఆమె డ్రైవర్ను గాయపరిచిన కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సిఐ మోహన్ తెలిపారు. వివరాల ప్రకారం కేసు విచారణ అధికారి అయిన సిఐ ఆర్. మోహన్ కు రాబడిన సమాచారం మేరకు సోమవారం ఉదయం ఖాజీపేట మండల పరిధిలోని రావులపల్లి క్రాస్ వద్ద కడప నగరం శంకరాపురంకు చెందిన కొప్పులోలు వెంకట సూర్యచంద్ర రెడ్డి (23), కడప నగరం చిన్న చౌక్ ఉక్కాయపల్లె ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్ రఫీ(38) వృత్తిరీత్యా డ్రైవర్ ఇరువురిని అరెస్ట్ చేశామని తెలిపారు. వారి వద్ద ఉన్న మోటార్ సైకిల్ స్వాధీన పరచుకొని అరెస్ట్ చేసిన ముద్దాయిల విచారించగా ఈ కేసులో ఫిర్యాది అయిన సౌభాగ్యతో డబ్బు మరియు ఇతర వివాదాలు కలిగిన కడపకు చెందిన ఓబుల్ రెడ్డి సౌభాగ్యపై దాడి చేసి, ఆమె నుండి తన ఇంటి తాళాలను తీసుకు రమ్మని పంపినట్లు, ఆ మేరకు వారు ఆమెపై దాడి చేసినట్లు నేరం ఒప్పుకోవడమైనది. అనంతరం వీరిద్దరిని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కేసులో మరికొంత మంది ముద్దాయిలను అరెస్ట్ చేయవలసి ఉన్నదని పేర్కొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీరాములపేట లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం మరియు ర్యాలీ జరిగినది. ఈ అవగాహన సమావేశం మరియు ర్యాలీ నందు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుతామని అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ఇస్తారని ఈ సంవత్సరం థీమ్ ఆరోగ్యకరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్తు అనగా స్థిరమైన భవిష్యత్ కోసం భారతీయ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం అని అన్నారు. అన్నిరకాల టీకాల గురించి వివరించి పూర్తి స్థాయిలో సేవలు అందించాలని, పారిశుధ్యం గురించి వివరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలపాలని, ప్రజలందరూ ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గర్భగుడులకు ద్వారాలు అమరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో పురాతన పరమశివుడి ఆలయాన్ని రూ. 2కోట్లు దాతల సహకారంతో పునఃనిర్మిస్తున్న సంగతి విదితమే. పనులలో భాగంగా సోమవారం గర్భగుడులకు ద్వారాలను అమర్చారు. ఆళ్లగడ్డకు చెందిన శిల్పులు తయారు చేసిన ద్వారపు రాళ్లకు వేదపండితులు ప్రత్యేక పూజలు చేయగా వాటిని క్రెయిన్ సాయంతో గర్భగుడులకు ముఖద్వారాలుగా అమర్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కొబ్బరికాయలు సమర్పించారు. ఆలయ పునఃనిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సంకల్పించిన నేపథ్యంలో ఆ మేరకు పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

చౌకబియ్యం అందలేదని ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణివనం ప్రాంతానికి చెందిన పలువురు పేదలు తమకు ప్రభుత్వ చౌకదు కాణాల ద్వారా బియ్యం పంపిణీ జరగలేదని సోమ వారం మండల డిప్యూటీ తాహసీల్దార్ యామినికి ఫిర్యాదు చేశారు. 11వ చౌకదుకాణం ద్వారా ప్రతి నెలా అందాల్సిన నిత్యావసర సరుకులు తమకు సక్రమంగా అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు డీలర్ బియ్యం స్టాకు లేవని చెబుతున్నట్లు వారు వాపోయారు. బియ్యం లేవని చెప్పడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. గత కొన్ని మాసాలుగా ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన యామిని ఇటీవల జరిగిన డీలర్ల మార్పు సమయంలో సరుకు నిల్వ స్వాధీనం అంశంలో ఇబ్బందులు ఉత్పన్నమయ్యాయని చెబుతూ రేషన్‌షాపుకు అదనపు బియ్యం సరఫరా చేసి మరో రెండు రోజుల్లో బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్డుదారులు శారదమ్మ, రామలక్షుమ్మ, గంగా దేవి, కుమారి, జరీనా, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, రాజేష్‌రెడ్డి, వనిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచఆరోగ్య దినోత్సవం సంధర్బంగా ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ నుండి ర్యాలీ ప్రారంభించి పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనీ ఉద్దేశించి డిప్యూటీ జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.శివప్రసాదరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు గారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచఆరోగ్య సంస్థ 1950సంవత్సరం ఏర్పడిందని 2025 సంవత్సరానికి "ఆరోగ్య కరమైన ప్రారంభం-ఆశా జనక భవిషత్తులు" అనే థిమ్ తో ముందుకు వెళ్లాలని, తల్లి మరియు నవ జాత శిశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి మరియు మహిళల దీర్ఘ కాలిక ఆరోగ్య శ్రేయస్సు ప్రధాన్యత ఇవ్వాలని ఏడాది పొడవున ప్రచారాన్ని ప్రారంభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందరికి సమానమైన నాన్యమైన ఆరోగ్య సంరక్షణకు పాటు పడుతుందని భారత దేశం ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ భారత్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా గణనీయ మైన పురోగతి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్ జి.గురప్ప, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఎం వి సుబ్బారెడ్డి, సెక్రటరీ ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాని, అల్లాబకష్ మరియు ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హంస వాహనంపై అభయమిచ్చిన శ్రీ సీతారామలక్ష్మణులు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రజలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

కక్ష్య సాధింపులకే పెద్దపీట - ప్రాజెక్టులను ఆపేసి అభివృద్ధిని అడ్డుకుంటున్న పెద్దలు - రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తున్న ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా కేవలం కక్ష్య సాధింపులకే పెద్దపీట వేస్తున్నారని, దీన్ని ప్రజలెవ్వరూ హర్షించరని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె పట్టణం, బసినికొండ వద్ద ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి కార్యాలయంలో తంబళ్లపల్లె నియోజకవర్గం, వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి రాజంపేట అధికార ప్రతినిధి జయసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదని, వసతి దీవెన, వాహన మిత్ర, సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా ప్రశ్నించిన వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కురబలకోట ఎంపీపీ భూదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి పూర్తిగా తుడుచుపెట్టుకు పోయిందన్నారు. ఆర్థికంగా రెండో స్థానంలో ఉన్నామని పచ్చ మీడియా గొప్పగా కథలు అల్లుతోందే కానీ వాస్తవానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కనిష్ట స్థాయికి పడి పోయిందన్నారు.పిటియం మండల ఎంపీపీ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి ముస్లింల ద్రోహిగా మిగిలిపోయాడ న్నారు. పెద్దమండ్యం మండలం ఎంపీపీ పూర్ణిక రమేష్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ప్రతి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేలా గండికోట నుంచి నీటిని విడుదల చేస్తూ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారన్నారు. అయితే వాటిని పూర్తిచేయాల్సిన కూటమి ప్రభుత్వం అడ్డుకొని ఈ ప్రాంతా అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

గురప్ప స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని గురప్పగారి పల్లెలో వెలిసిన శ్రీ శ్రీ మద్ధిమాను గురప్ప స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును సోమవారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య చేయడం జరిగింది. 5నెలలకు గాను(2024 అక్టోబర్ నుంచి) 9లక్షల 7వేల 9వందల 88రూపాయలు రావడం జరిగిందని, మొత్తం డబ్బును బ్యాంకులో జమ చేయడం జరిగిందని ప్రొద్దుటూరు డివిజన్ ఆలయ ఈవో నరసయ్య చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్చకులు, పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు నాగిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుబ్బరా యుడు, గురివిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ శశికుమార్ రెడ్డి మృతి భాదాకరం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రముఖ కాంట్రాక్టర్ బత్తిన శశికుమార్ రెడ్డి ఆఖస్మికంగా మృతి చెందడం భాదాకరం ఆయన కుటుంబానికి అండగా ఉంటాం అని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొ న్నారు. రాఘవరాజుపురం గ్రామపంచాయతీ పరిధిలోని ముష్టేరు సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న మృతుని నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.మృతుని ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. శశికుమార్ రెడ్డి అబిమానులు శ్రేయోభి లాషులు తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పార్థీవ దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.వరలక్ష్మి వెంట సింగమాల మహెంధర్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ తక్షణమే బకాయిలు చెల్లించాలి: విజయ జ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సోమవారం కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్లో పేదలకు వైద్యం అందుబాటులో లేని స్థితిలోకి వచ్చిందన్నారు. బకాయిలు చెల్లించకుండా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు కొనసాగించలేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ స్పష్టం చేసింది. 2025,మార్చి నెల 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ రాసిన లేఖలోను ఏప్రిల్ 7 నుంచి వైద్య సేవలు కొనసాగించలేమని పేర్కొంది. రూ.3500 కోట్లు కట్టలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందంటే సిగ్గుచేటు అని విజయ జ్యోతి అన్నారు . నెల రోజులు టైం ఇచ్చినా కూడా దానిమీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా తక్షణమే రూ.3500 కోట్లు విడుదల చేయాలని, పేదల ఆరోగ్యం కాపాడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయకర్త సింగం శివ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, సయ్యద్ గౌస్ పీర్, కదిరి ప్రసాద్ గౌడ్, రఫీఖ్ ఖాన్, మామిళ్ళ నరసింహులు, మామిళ్ళ బాబు, పాలగిరి శివ, శ్యామలమ్మ హరిప్రసాద్, మైనుద్దీన్ పాల్గొన్నారు.

కమనీయం కోదండరాముని కళ్యాణం

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామంలోనూ అలాగే కమ్మవారి పల్లి పంచాయతీ ఎర్ర బోయినపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతా సమేతుడై న కోదండ రామస్వామి కళ్యాణం ఆదివారం రాత్రికనులవిందుగా జరిగింది స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు కోదండ రామస్వామి సీతమ్మ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు జానపద కళలు భక్తులను ఆకట్టుకున్నాయి

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర - కలికిరి :స్థానిక మండల కేంద్రంలో సోమవారం పీలేరు పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నూతన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో భాగంగా అంటే కురవపల్లి గ్రామంలో పల్లి సిసి రోడ్లు, ఎల్లమ్మ దేవాలయం వెనుక వీధిలో నూతన కొళాయి టాప్ కనెక్షన్లు, అదేవిధంగా పోలీస్ లైన్ వెనక వీధిలో డ్రైనేజీ కాలువలు నూతన బోరు, అదేవిధంగా సత్యాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ ,పిఆర్ ఏఈ,తాసిల్దార్ మహేశ్వరి బాయ్,ఎంపీడీవో భానుమూర్తి రావు, మల్ రెడ్డి, వెంకటరెడ్డి ,జి మాలతి ,మాజీ సర్పంచులు,అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సెల్ అధ్యక్షుడిగా ఆవుల విశ్వనాథ్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె మున్సిపాలిటీ వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఆవుల విశ్వనాథ్ నియమితులయ్యారు. సోమవారం విశ్వనాథ్ వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటాచలపతి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మదనపల్లె టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, నిసార్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కూడగట్టుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

రాయచోటి ఎంపిడిఓకు గాలివీడు ఇంచార్జ్ బాధ్యతలు

విశాలాంధ్ర-గాలివీడు: రాయచోటి ఎంపిడిఓ సి.వెంకటేష్ కు గాలివీడు ఎంపిడిఓ ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జవహర్ బాబు సెలవుపై వెళ్ళడంతో ఆయన స్థానంలో సోమవారం వెంకటేష్ ఇన్చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం,ఇతరత్రా సర్వేల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు,ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

గోడపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వచ్చే నెల 15వ తేదీ తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహా సభలకు సంబంధించిన గోడపత్రాలను సోమవారం ఇక్కడ ఆవిష్కరిం చారు. సభకు ఈ ప్రాంతం నుండి వేలాది మంది యువత తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్‌కుమార్ పిలుపునిచ్చారు. సంపద కొంత మంది చేతుల్లోపెట్టి అందరికీ సమాన అవకాశాలు కల్పించలేదని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరాంజనేయులు, కోకన్వీనర్ దుర్గం రఫీతోపాటు అంజన్‌కుమార్, సూరి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లి: సదుం మండలం, కలకటవారి పల్లిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని అనధికారికంగా తొలగించిన తాహసిల్దార్ హుస్సేన్, ఎస్ఐ షేక్షావలిలపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యమలా సుదర్శన్ మాట్లాడుతూ కలకటవారిపల్లె లో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని కూరపర్తి అనే వ్యక్తి పెత్తం దారులకు తుత్తుగా వ్యవహరించి, కుట్రతో అధికారులచే విగ్రహాన్ని తొలగించడం బాధాకరమన్నారు. అనధికారకంగా విగ్రహాన్ని తొలగించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమల చంద్రయ్య, గుండా మనోహర్, మల్లెల మోహన్, వీరనాల మాణిక్యం, లక్ష్మీపతి, మోహన్, అప్పయ్య, గురుమూర్తి, భాస్కర్, గంగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి: డీహెచ్‌పీఎస్

విశాలాంధ్ర-కడప రూరల్ : దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె మునెయ్య మరియు వీరపనాయుని పల్లి దళితులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రత్యేక అధికారి సోషల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి గారిని కలవడం జరిగింది.ఈ సందర్భంగా డి హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కే మునేయ్య మాట్లాడుతూ వీరపనాయుని పల్లె మండలం అనిమల గ్రామ పొలంలో ప్రభుత్వం వారు డీకేటి భూమి ని 1976- 77 సంవత్సరంలో కొంతమంది దళితులకు డి-ఫారాలు ఇచ్చి ఉన్నారు. దళితుల వారసులైన వారి కుమారులు భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రస్తుతం ఆన్లైన్‌లో కూడా దళితుల పేర్ల మీదనే పాస్ బుక్కులు వన్ బి అడంగల్ ఉన్నవి. అయితే గత ఐదు సంవత్సరాల క్రితం విలేజ్ మ్యాపును భూమి కొలతలను పూర్తిగా మార్చివేసి దళితుల భూములను నాది అంటూ విలేజ్ మ్యాప్ లో సర్వే నెంబర్లను కూడా మార్పు చేసి అగ్రవర్ణాలకు చెందిన ఎం జగదీశ్వర్ రెడ్డి. జోగి రెడ్డి. రాజారెడ్డి .ఝాన్సీ లక్ష్మీ తదితరులు దళితుల భూములను ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారు. గాలేరు నగరి స్రవంతి యూనిట్ 2 కింద కాలువ సర్వే చేసిన అధికారులు దళితుల భూములను సర్వే చేసి చూపించకుండా దళితుల భూముల్లో అగ్రవర్ణాలు సాగు చేసుకుంటే రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్యం వహించడం దారుణం అన్నారు గత ఐదు సంవత్సరాలుగా సర్వేయర్ రెవెన్యూ అధికారులు ఎన్ని వినతి పత్రాలు దళితులు ఇచ్చిన సర్వే చేయకుండా దళితులకు భూమి చూపియకుండా రెవెన్యూ మ్యాప్‌లో సర్వే నెంబర్లను సైతం మార్పులు చేస్తూ అగ్రవర్ణాలకు తొత్తులుగా మారడం జరిగింది. కావున దళితులకు ఎన్ని చట్టాలు ఉన్నా డబ్బు కులం వద్ద దళితులకు అన్యాయమే జరుగుతున్నది కావున ఇప్పటికైనా అధికారులు దళితులకు ఇచ్చిన డికెటి భూములను దళితులకు చెందే విధంగా సర్వే చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు.

రాయవరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర- సుండుపల్లె: సోమవారం రాయవరం ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి శేఖర్ రెడ్డి, డాక్టర్ రూబీనా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన వయసులో వివాహం చేసుకోవాలని ఆడబిడ్డ వయసు 21 ఉండాలని మగవారి వయసు 25 ఉండాలని. సరిఅయిన సమయంలో గర్భం దాలిచితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలన్నారు, ప్రతి ఒక్కరు అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో యంపిహెచ్ ఈ ఓ వీర నారాయణ సూపెర్వైసోర్ ఎల్లమ్మ ఆరోగ్య సిబ్బందిఅనూష, హేమ, సాల్మహన్ పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యక్రమంలో బద్వేల్ నియోజక వర్గ వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక పై సమావేశము నిర్వహించడం జరిగింది. బద్వేల్, గోపవరం, అట్లూరు, పోరు మామిళ్ళ, బి.కోడూరు, కాశీనాయన, కలసపాడు మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ పోరుమామిళ్ళ వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ పోరు మామి ళ్ళ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మురళీ ధర్ రెడ్డి ,7 మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల

గోడపత్రాలు విడుదల

విశాలాంధ్ర - బద్వేలు : దేశంలో నిరుద్యోగ యువత ప్రైవేటీకం ణకు వ్యతిరేకంగా యువజన హక్కుల కోసం పోరాటం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్లపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం బద్వేలు పట్టణం లోని సీపీఐ జెవిభవన్ నందు ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు గోడపత్రాలు విడుదల చేశారు. ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు వేదిక కాబోతున్నాయని వారు తెలిపారు. మే 15 తిరుపతిలో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మోదం నవీన్,జిల్లా సమితి సభ్యులు లోకేష్,సుధాకర్,వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు నాసిరకమైన సరుకులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు నాసిరకమైన నిత్య సరుకులు పంపిణీ చేస్తున్నారని వాటిలో గుడ్లు కంది బేడలు చిక్కిళ్ళు కాంట్రాక్టర్లు నాశరకమైన నిత్యం సరుకులను అందిస్తున్నారని రెండు రోజుల క్రితం చెడిపోయిన కోడిగుడ్లు చిక్కిలను అందించడంతో అభం శుభం తెలియని చిన్నారులకు ఇవ్వలేమని సరుకును వెనక్కి పంపించడం జరుగుతుందని అధికారులు దృష్టికి తీసుకెళుతున్నామని ప్రజా పంపిణీ రేషన్ షాప్ డీలర్లకు సరుకులు వస్తున్న ముగ్గిపోయిన పొడి రాలుతున్న కంది బేడలు వస్తున్నాయని గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకువాళ్లకు ఇవ్వలేకపోతున్నామని కొన్ని అంగన్వాడి సెంటర్లకు మంచి కంది బేరాలు అందిస్తున్నారని కొన్ని సెంటర్లకు కంది బేడలు సరిగా లేకపోవడం చెక్క పురుగులు పొడిరాళ్లుతున్న కంది బేడలు చిక్కులు కోడిగుడ్లు వస్తున్నాయని ఈ విషయంపై అధికారులు దృష్టి కూడా తెలియజేయడం జరిగిందని సమస్యలను కాంట్రాక్టర్లే పరిష్కరించే విధంగా చూడాలని అంగన్వాడి కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేట పట్టణ పరిధిలోని వైబియన్ పల్లి 176వ పోలింగ్ బూత్ పరిధిలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జండా దిమ్మెను వైబియన్ పల్లి బూత్ అధ్యక్షులు మలిరెడ్డి సురేష్ నాయుడు, వేణుగోపాల్, పోతు గుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, జీకే నాగరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షురాలు శ్రీమతి దాసరాజు ప్రభావతి , పట్టణ కార్యదర్శి గిరీష్, పార్లమెంట్ నాయకులు తోట నగేష్ ,మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి బిజెపి స్థానిక నాయకులు మలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5శాతం రాయితీతో పన్ను వసూళ్లు

సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ శేషఫణి సూచన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ ఆస్తి పన్నుకు సంబంధించి ఈ నెలాఖరు వరకు 5శాతం రాయితీ అమలులో ఉన్న నేపథ్యంలో పుర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ శేషఫణి సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం ఆస్తి పన్నును ఈ నెల 30వ తేదీలోపు చెల్లించే వారికి 5శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలలో ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా వార్డు సచివాలయాల పరిధిలో కరపత్రాలను పంపిణీ చేయనున్నట్లు కమీషనర్ వివరించారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందాలని శేషఫణి సూచించారు.

జాతీయ ఒలంపియాడ్స్‌లో

అద్వైత గురుకులం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గాలివీడు: జాతీయ ఒలంపియాడ్స్ లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని అద్వైత గురుకులం ఫౌండర్,చైర్మన్ డా.ఇంద్రసేన తెలిపారు.ఐఎన్ టిఎస్ఓ(ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్)పరీక్షల్లో వివిధ కేటగిరీలో స్టేట్ టాప్ 10లో 7 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించడం గర్వకారణం అన్నారు. అందులో భాగంగా ఎంటీఎస్ఓ (మాథ్స్ ట్యాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్)లో కె.షయాన్ స్టేట్ 2 వ ర్యాంక్,పి.తరుణ్ స్టేట్ 4 వ ర్యాంక్, ఎస్.నవసంజన స్టేట్ 5 వ ర్యాంక్,పి.తేజేష్ స్టేట్ 5 వ ర్యాంక్,డి.శరత్ కుమార్ స్టేట్ 5వర్యాంక్ సాధించగా జిటీఎస్ఓ (జనరల్ నాలెడ్జ్ ట్యాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్)లో ఎన్.లిఖిత స్టేట్ 3వ ర్యాంక్ సాధించారు.అలాగే ఎస్టీఎస్ఓ(సైన్స్ ట్యాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్)లో ఎల్.కీర్తిరెడ్డి స్టేట్ 5 వ ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈసందర్భంగా ఫౌండర్ ఇంద్ర సేన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఇంతటి ఘన విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ సహకారం అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గండికోట ప్రాజెక్ట్ ముంపువాసులు

నివాస ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన పి.అనంతపురం గ్రామానికి సంబందించిన ముంపు పరిహారం సంబందించిన ప్రభుత్వం చేపట్టిన సోసియో ఎకనామిక్ జాబితాలోని 152 మందికి చెందిన వివరాలు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు గతంలో విచారణ చేపట్టం జరిగింది. జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ అధికారి మరియు గండికోట ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు విచారణకు నిర్వాసితులు 2007 నుండి 2010 సంవత్సర మధ్య కాలంలో గ్రామం లో నివాసం ఉన్నట్లు నిర్ధారించే రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పాఠశాల సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రాలతో జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు ఈ నెల 16వ తేదీన హాజరు కావాలని తహసీల్దార్ గుర్రప్ప పేర్కొన్నారు. నిర్వాసితులు వారికి కేటాయించిన ప్రత్యేక కౌంటర్ ల నందు పత్రాలు అందచేసి అధికారులకు సహకరించాలని కోరారు.

నియోజకవర్గ రెవెన్యూ సమస్యలపై మంత్రి దృష్టికి పుట్టా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మైదుకూరు నియోజకవర్గ రెవెన్యూ సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాతో సత్కరించారు వీరితో పాటు మరో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు, కలిసి పూలమాలతో శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి దృష్టికి నియోజకవర్గంలో ఉన్న మండలాలు వారిగా రెవెన్యూ శాఖలో సమస్యలు భూ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం భూమి శశానవాటికలు ఆక్రమణలకు గురవుతున్నాయని స్మశాన వాటిక లకు దారి కూడా లేక వర్షం పడితే శవాలను కూడా ఎత్తవే దానికి ఆస్కారం లేకపోవడం ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వారి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే ఆయన సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కటారి కృష్ణ, మల్లికార్జున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో మంత్రుల పర్యటన

బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్ష

కోదండరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వేళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న కళ్యాణోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను సమీక్షించేందుకు సోమవారం మంత్రుల బృందం ఆలయాన్ని సందర్శించింది. ఎండోమెంట్ మంత్రి అనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ మంత్రి కంచర్ల సవిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రవిచంద్ర, తెలుగుదేశం పార్టీరాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజుజిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఎస్పీలు అశోక్ కుమార్, హర్షవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు. మంత్రులు ఆలయంలో కోదండరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులకు రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, ఎస్.వి. రమణ, ఈశ్వరయ్య తదితర నేతలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని మంత్రులు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని విభాగాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా సభా వేదిక, కళ్యాణ మంటప పరిసరాల్లో శానిటేషన్, నీటి సౌకర్యాలు, వైద్య బృందాలు, శీతల పానీయాల కేంద్రాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ కోసం అదనపు పోలీస్ బలగాల మోహరింపు, స్క్రీన్ల ద్వారా కళ్యాణోత్సవ ప్రత్యక్ష ప్రసారం తదితర అంశాలను చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు, లక్షలాది భక్తులు ఈ వేడుకకు హాజరుకానున్న నేపథ్యంలో, టీటీడీ జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు ఊపందుకున్నాయి.

మహానాడును విజయవంతం చేయాలని

టీఎన్ఎస్ఎఫ్‌కు సూచన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహానాడు నిర్వహణలో భాగంగా కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావుకు సోమవారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ఉపాధ్యక్షుడు చేతన్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి సాలువతో సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో ప్రధానంగా విద్యార్థులు యువత దృష్టికి మరింత చేరవేయాలని తెలిపారు. నారా లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. అనంతరం కడప జిల్లాలో టిఎన్ఎస్ఎఫ్ చేపట్టిన యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్, మహిళా సంరక్షణ వంటి కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.

మహానాడు సభాస్థలిని పరిశీలించిన కుడ చైర్మెన్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: కడప నగర పరిధిలో మే నెలలో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం జరిగే సభాస్థలిని సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,కడప జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత, కడప జిల్లా ఎమ్మెల్యే రెడెప్పగారి మాధవిరెడ్డిలతో కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి కలసి సభాస్థలిని పరిశీలించారు. మహనాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యుద్ధప్రాతిపదికన సన్నాహాలు చేపట్టారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతి చెందడం బాధాకరం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : పీలేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతి చెందడం చాలా బాధాకరమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రమా మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుండగా సంబేపల్లి మండలం, ఎర్రగుంట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కోరారు. అనంతరం గాయపడిన వారిని మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డిఓ, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో త్రాగు నీటి సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గ్రామాలలో త్రాగు నీటి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మైథిలి పేర్కొన్నారు. సోమవారం ఆమె చౌటపల్లి హరిజనవాడ, దప్పేపల్లి కొండవాండ్లపల్లి గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో ఉషారాణి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యంలతో కలిసి జిల్లా పరిషత్ గ్రాండ్‌కు సంబంధించి త్రాగునీటి బోర్లను, చేతిపంపుల పనులను, అలాగే జిల్లా పరిషత్ గ్రాండ్ కు సంబంధించి పనుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యు కిషోర్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో ఉషారాణి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం , జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య పాల్గొన్నారు.